సుపరిపాలనే ధ్యేయం



దేవరకద్రలో..



పీయూలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి తదితరులు

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆయా కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి స్థానిక భవన్ ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యదర్శి చంద్రనాయక్, కోశాధికారి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. చిన్నచింతకుంటలో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ సురేందర్‌రెడ్డి, ఎస్‌ఐ శేఖర్, వ్యవసాయ అధికారి రాజేష్‌ఖన్న తదితరులు పాల్గొన్నారు. దేవరకద్రలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మార్కెట్ చైర్మన్ కతలప్ప, ఈవో సీత్యానాయక్, పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి శరత్, ఎస్‌ఐ నాగన్న జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. నవాబుపేటలో ఆయా చోట్ల అధికారులు జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. జడ్చర్లలో ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిడ్జిల్‌లో తహసీల్దార్ రాజునాయక్, ఎంపీడీఓ గీతాంజలి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ శివనాగేశ్వర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. గండీడ్, మహమ్మదాబాద్ మండలాల్లో ఎంపీడీఓ దేవన్న, తహసీల్దార్ నాగలక్ష్మి, తిరుపతయ్య, ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

■ పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్స్ నూర్జహాన్, బషీర్‌అహ్మద్, కంట్రోలర్ రాజ్‌కుమార్, ఏఆర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో..

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీలపై ప్రత్యేక దృష్టి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: విద్య, వైద్య రంగాలతో పాటు ఆరు గ్యారెంటీలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్ కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, ఎంఈ యు.బస్వరాజ్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే ముడా కార్యాలయంపై జాతీయ జెండాను కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు.

అధికారులు, నాయకుల మధ్య వాగ్వివాదం

భూత్పూర్: మున్సిపాలిటీలో జెండావిష్కరణలో నాయకులు, అధికారుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకొంది. ప్రజాపాలన దినోత్సవాన్ని అధికారులు నామా మాత్రంగా నిర్వహిస్తున్నారని సమాచారం లేకుండా వేడుకలు ఎలా చేస్తారని.. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు అధికారులపై మండి పడ్డారు. ఇష్టానుసారంగా వ్యవహరించడం తగదన్నారు. అదేవిధంగా జెండా కడ్డీకి 15 ఆగస్టు రోజున అంటించిన త్రివర్ణ కాగితాలే ఉన్నాయని ఆరోపించారు. విషయంపై ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ రాజులతో వాగ్వాదానికి దిగారు. తహసీల్దార్ రాజు మాట్లాడుతూ తాము ప్రజా ప్రతినిధులందరికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు.



ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో నివాళి అర్పిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది



మూసాపేటలో..

క్లుప్తంగా

బినామీ కార్లు తొలగించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా అధికారులు కొందరు బినామీ పేర్లపై వాడుతున్న అద్దె వాహనాలను వెంటనే తొలగించాలని తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ హైర్ వెహికిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ కోరారు. ఈ మేరకు అధికారులు వాడుతున్న వాహనాల వివరాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ కలెక్టరేట్ ఏఓ శంకర్‌కు వినతి పత్రం సమర్పించారు. కరీం, ప్రసాద్, కేశవులు, ఆంజనేయులు, సంజీవ్, సుధాకర్‌రెడ్డి, రాకి, రవికుమార్, సంతోష్, సూర్య, పాల్గొన్నారు.

కార్యవర్గం ఏర్పాటు

అడ్డాకుల: చక్రాపూర్‌లో మంగళవారం గౌడ సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నాయకులు యాదయ్యగౌడ్, గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా దయాకర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా శంకరయ్యగౌడ్, మన్నెంకొండగౌడ్, ప్రధాన కార్యదర్శిగా శేఖర్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిగా మోహన్‌గౌడ్, కోశాధికారిగా చిన్న వెంకటయ్య, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, మహేష్‌గౌడ్, జనార్దన్, గోవర్ధన్‌లను ఎంపిక చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించారు.

మొక్కలను సంరక్షించాలి



అడ్డాకుల: నిజాలాపూర్‌లో మంగళవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా అధికారులు, గ్రామస్తులు మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీఓ అనురాధ పిలుపునిచ్చారు. టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లత తదితరులు ఉన్నారు.

23న చలో సంక్షేమ భవన్

మహబూబ్‌నగర్ రూరల్: సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, కళాశాల విద్యార్థుల ప్యాకెట్ మనీ పెంచాలంటూ ఈనెల 23న ఛలో సంక్షేమ భవన్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చినట్లు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యంరాజు, కార్యదర్శి మీసాల కుర్మయ్య తెలిపారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయం వద్ద ధర్నా వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాములు, వేణు, పెంటయ్య, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

భూత్పూర్: కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వమని.. దసరా నుంచి ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక, రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం గోపన్నపల్లిలో కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోతులమడుగు–గోపన్నపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. డీసీసీ ఉపాధ్యక్షుడు వెంకట్ నర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవీన్ గౌడ్, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో ప్రభాకర్, ఎంపీవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడికి సన్మానం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఇటీవల రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు పొందిన.. పీయూ అధ్యాపకుడు కిషోర్‌కు ఎంఎస్‌ఎఫ్ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని పీయూలో ఘనంగా నిర్వహించారు. ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తిక్, గణేష్, శ్రీను, సుధాకర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధులు కమ్యూనిస్టులే



తెలంగాణచౌరస్తాలో సీపీఎం నాయకుల ర్యాలీ

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా నాయకులు గోపాల్ అన్నారు. మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పోరాట ఫలితంగా నిజాం స్టేట్ 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో కలిసిందన్నారు. కురుమూర్తి, చంద్రకాంత్, పద్మ, రాజ్‌కుమార్, భానుప్రసాద్, శ్రీను, ఆనందు, రాములు, మోహన్, రామదాసు, భరత్‌తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: సీపీఎం సీనియర్ నాయకుడు కిల్లె గోపాల్ మంగళవారం దివిటిపల్లి డబుల్ బెడ్‌రూం కాలనీలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సభలో పాల్గొని మాట్లాడారు. కడియాల మోహన్, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

హన్వాడ: సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు సెప్టెంబర్17ను పురస్కరించుకుని మండల కేంద్రంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండల కార్యదర్శి లక్ష్మయ్య పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

పాలమూరు: బీజేపీ శాఖ పాలమూరు ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. నిజాం నిరంకుశత్వ పాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం అనేక మంది వీరులు అమరులయ్యారని తెలిపారు. నేతలు పద్మజారెడ్డి, రాజేందర్‌రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, రమేష్, పద్మవేణి, అంజయ్య, రామాంజనేయులు, చెన్న వీరయ్య, రాచాల శ్రీధర్ పాల్గొన్నారు.

హన్వాడ: పెద్దర్పల్లిలో బీజేపీ మండల నాయకుడు రఘురాంగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు.

తెలంగాణ తల్లికి పాలాభిషేకం



పాలాభిషేకంలో పాల్గొన్న నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సచివాలయంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడమంటే తెలంగాణ సమాజాన్ని అవమానించినట్లేనని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్ అన్నారు. తెలంగాణ చౌరస్తాలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సరికాదన్నారు. సీఎం రేవంత్ చర్యలు తెలంగాణ గౌరవంను తగ్గించేలా ఉన్నాయన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ఆయా మండలాల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్‌యాదవ్, వెంకటేష్, నరేందర్‌రెడ్డి, బాల్‌రాజు, భాస్కర్‌రెడ్డి, తిరుపతయ్య పాల్గొన్నారు.

విశ్వకర్మకు విశేష పూజలు



జడ్చర్లలో విశ్వకర్మ మహాయజ్ఞం

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా విశ్వకర్మ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. జడ్చర్లలో విశ్వబ్రాహ్మణ పంచదాయుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మహాయజ్ఞంలో గౌరవ అధ్యక్షుడు చిగుళ్లపల్లి అమర్‌నాథ్ గుప్త, వార్డు కౌన్సిలర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

■ చిన్నచింతకుంట మండల కేంద్రంలో వేడుకల్లో మండల కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, సుదర్శనచారి, భాస్కరాచారి, శ్రీనివాసులు చారి, విష్ణుచారి పాల్గొన్నారు.

■ దేవరకద్ర మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం నాయకులు ఆంజనేయులు, భారతి, లక్ష్మీనారాయణచారి, భిక్షపతి, రత్నయ్య, బాలస్వామి, నారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

■ నవాబుపేటలో నాయకులు నర్సింహచారి, వెంకటయ్య, వాసు, శేఖర్‌చారి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

■ మహమ్మదాబాద్ మండల కేంద్రంలో విశ్వకర్మ యజ్ఞం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

బీజేపీతోనే సంక్షేమం



పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

దేవరకద్ర: బీజేపీతో సంక్షేమం సాధ్యమని నాయకులు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు యజ్ఞభూపాల్‌రెడ్డి, కృష్ణంరాజు, దేవన్నసాగర్, నారాయణరెడ్డి, శ్రీశైలంచారి, దాసు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

గండీడ్: ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ నాయకులు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, మల్కయ్య, భీమయ్య పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి కొత్త మందులు

మహబూబ్‌నగర్ వ్యవసాయం: బెస్ట్ ఆగ్రోస్ లైఫ్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మంగళవారం మార్కెట్‌లోకి నూతన ట్రిపుల్ కాంబినేషన్‌తో ఐదు రకాల మందులను విడుదల చేశారు. జిల్లా కేంద్రంలో నూతన మందులు వార్డెన్‌ఎక్స్‌ట్రా, నెమాజెన్, డిఫెన్‌డర్, ఓరిసులమ్, స్పైనోషర్‌లపై డీలర్ల సమావేశంలో అవగాహన కల్పించారు. బెస్ట్ ఆగ్రోస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌బీవీఆర్ ప్రసాద్, సీఎంఓ సారా నర్సయ్య, జెడ్‌ఎస్‌ఎం మల్లికార్జున్‌రెడ్డి, ఏజీఎం హర్షవర్ధన్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎం నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

19న కబడ్డీ ఎంపికలు

భూత్పూర్: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19న మండల కబడ్డీ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్స్ రమేశ్ బాబు, గజనంద్ కుమార్ తెలిపారు. ఎస్‌జీఎఫ్ క్రీడల్లో భాగంగా 14, 17 ఏళ్ల లోపు బాలబాలికలు పాల్గొనవచ్చని వివరించారు. పాల్గొనే వారు ఆధార్ కార్డు జిరాక్స్, బోనాఫైడ్ కాపీలతో హాజరుకావాలని, సందేహాలుంటే 9440160104, 9440765228 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

అసెంబ్లీ కన్వీనర్‌గా నరేష్‌బాబు

పాలమూరు: భారతీయ జనత యువ మోర్చా జిల్లా అసెంబ్లీ నూతన కన్వీనర్‌గా నరేష్ బాబును నియమిస్తూ.. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి మంగళవారం పార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందించారు. నూతన కన్వీనర్ మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేస్తానని, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అడ్డాకుల: కాటవరం శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. శాఖాపూర్ గ్రామానికి చెందిన రామకృష్ణగౌడ్, రవీందర్‌గౌడ్‌లు ద్విచక్రవాహనంపై అడ్డాకులకు వెళ్తున్నారు. మార్గమధ్యలో హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న కూరగాయలు తరలించే బొలేరో వాహనం వెనుక నుంచి వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న ఇద్దరికి గాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బొలేరో డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతోనే ప్రమాదం జరిగినట్లు బాధితులు తెలిపారు.

మిలాద్-ఉన్-నబీ ర్యాలీ



జడ్చర్లలో ర్యాలీలో పాల్గొన్న ముస్లిం యువత

జడ్చర్ల టౌన్: జడ్చర్లలో మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో భాగంగా ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు జాగరణ నిర్వహించి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని మంగళవారం ర్యాలీ చేపట్టారు. మైమన్ మసీద్ నుంచి నిమ్మబావిగడ్డ మదీనామజీద్.. కావేరమ్మపేట మదర్సా ప్రాంగణం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

గండీడ్: ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై మహమ్మదాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా దోమ మండలం దాదాపూర్ గ్రామానికి చెందిన లంబడి రమేష్ అతడి మిత్రుడు రఘు రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై మహబూబ్‌నగర్‌కు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. ఈ క్రమంలో ఓ లారీ మహమ్మదాబాద్ చౌరస్తాలో వారిని ఢీ కొట్టింది. ఘటనలో ఇద్దరూ గాయపడ్డారు. కాగా మంగళవారం రమేష్ తల్లి మణెమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

నాలాలో భవన నిర్మాణం



నాలాలో నిర్మించిన సిమెంట్ పిల్లర్

జడ్చర్ల: పట్టణంలో ఎల్‌ఐసీ కార్యాలయం సమీపంలో 167 నంబర్ జాతీయ రహదారిని అనుసరించి కొనసాగుతున్న నిర్మాణ పనులను చూసి ప్రజలు ఔరా ఇదేమి చోద్యం అనుకుంటూ వెళ్తున్నారు. రహదారి కింద గుండా ఓ భారీ నాలా దిగువకు ముందుకు వెళ్తుంది. ఎగువ ప్రాంతం నుంచి భారీ వరదతో ముందుకు ప్రవహిస్తుంది. ఈమేరకు ఇరువైపులా సీసీతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నాలా నిర్మించారు కూడా. కాగా ఇక్కడ నిర్మాణం చేపట్టిన కొందరు నిబంధనల మేరకు తమ ప్లాటు విస్తీర్ణంలోనే పనులు చేపట్టామని పేర్కొంటున్నట్లు తెల్సింది. నాలా నిర్మాణ సమయంలోనే తాము అభ్యంతరం వ్యక్తం చేశామని.. అప్పట్లో తమకు నచ్చ జెప్పి నాలా పనులు కొనసాగించారని వారు పేర్కొంటున్నారు. అయితే నాలాలో నిర్మాణం చేయడం వల్ల భవిష్యత్‌లో పై భాగం నుంచి వచ్చే వరద ప్రవాహానికి అంతరాయం కలిగే పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. కాగా పనులను నిలిపివేయించామని మున్సిపల్ కమిషనర్ రాజయ్య ఈ సందర్భంగా సాక్షికి తెలిపారు. పూర్తి స్థాయిలో విచారించి చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.

సంతలో మొబైల్ ఫోన్ల చోరీ

అడ్డాకుల: మూసాపేటలో మంగళవారం సాయంత్రం జరిగిన వారాంతపు కూరగాయల సంతలో ఇద్దరి మొబైల్ ఫోన్లను దొంగలు తస్కరించారు. వివరాల్లోకి వెళ్తే.. నిజాలాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి రమేష్, సతీష్‌లు వేర్వేరుగా సంతకు వచ్చి కూరగాయలు కొనుగోలు చేస్తున్నారు. ఈక్రమంలో గుర్తు తెలియని దొంగలు వారి జేబుల్లో ఉన్న మొబైల్ ఫోన్లను దొంగిలించారు. ఫోన్లు పోయాయని గుర్తించిన బాధితులు సంతలో వెతికినా కనిపించలేదు. మరో ఇద్దరి మొబైల్ ఫోన్లను కూడా దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. దీనిపై ఇద్దరు బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా జానంపేటలో సోమవారం జరిగిన కూరగాయల సంతలో అదే గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి మొబైల్ ఫోన్‌ను దొంగలు తస్కరించినట్లు తెలిసింది. మూసాపేట, అడ్డాకుల గ్రామాల్లో మంగళ, బుధవారాల్లో జరిగే కూరగాయల సంతల్లో సెల్‌ఫోన్ల దొంగలు తమ చేతివాటం ప్రదర్శిస్తుండటంతో కొనుగోలుదారులు, విక్రేతలు బెంబేలెత్తుతున్నారు. మూసాపేటలో సెల్‌ఫోన్ జేబులో పెట్టుకుని సంతకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది.

గంగమ్మ ఒడికి గణపయ్య



రాచాలలో నిమజ్జన వేడుకల్లో యువత



నవాబుపేట: మండలకేంద్రంలో మంగళవారం నిమజ్జన వేడుక వైభవంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వినాయకులకు పూలమాలలు వేసి నిమజ్జనానికి తరలించారు. నర్సింహచారి, లక్ష్మయ్య, సుధాకర్‌చారీ, శరత్‌కృష్ణ, అంజయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: మండలంలోని గ్రామాల్లో నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సఅడ్డాకుల: రాచాలలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన మట్టి వినాయకుడి నిమజ్జనాన్ని మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ పాశం తిరుపతయ్య యాదవ్, సునీత్‌కుమార్, రాజేశ్వర్‌రెడ్డి, చక్రధర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, బొక్క శ్రీనివాసులు, రాము, జగన్నాథం, రంజిత్‌కుమార్, చెన్నకేశవులు, మురళి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

గణపతికి పూజలు

స్టేషన్ మహబూబ్‌నగర్: పట్టణంలోని 1వ, 2 వార్డుల్లోని లక్ష్మీనగర్‌కాలనీ, గోల్డెన్ కాలనీల్లో ప్రతిష్ఠించిన వినాయకులకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ పూజలు చేశారు. కాలనీల్లో ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు.



అప్పంపల్లిలో..



నవాబుపేటలో నిమజ్జన వేడుకలు